# పత్రికా ప్రకటన

## వీఎంఆర్డీఏ ప్రతిష్ఠ నిలిచేలా టౌన్షిప్ అభివృద్ధి

### రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖామంత్రి బొత్స సత్యనారాయణ

వీఎంఆర్డీఏ, సెప్టెంబర్ 6: వీఎంఆర్డీఏ అభివృద్ధికి గుర్తుగా నిలిచిపోయేలా టౌన్షిప్ అభివృద్ధి జరగాలని రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ శాఖామంత్రి బొత్స సత్యనారాయణ అధికారులకు సూచించారు. శుక్రవారం మంత్రి బొత్స వీఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వర రావు, జీవీఎంసీ కమిషనర్ సృజన తో కలసి బీచ్ రోడ్ లో నున్న రాజీవ్ స్మృతిభవన్ ను సందర్శించారు. ఇంటెగ్రటెడ్ ప్రాజెక్టు వివరాలపై అరా తీశారు.

అనంతరం వీఎంఆర్డీఏ కార్యలయం లో, పార్లమెంట్ సభ్యులు ఏం.వి.వి సత్యనారాయణ, ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తో కలసి సమావేశం నిర్వహించారు. విశాఖ వచె పర్యటకులను మళ్ళీ మళ్ళీ రప్పించేలా బీచ్ రోడ్ లో సుందరీకరణ పనులు చేపట్టాలని, కల్చరల్ ఆక్టివిటీఎస్ జరపాలని అందుకోసం ప్రణాళికలను తయారుచేయాలని జీవీఎంసీ, వీఎంఆర్డీఏ కమిషనర్లకు ఆదేశించారు. విశాఖపట్నం అభివృద్ధి పై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని, అనేక సార్లు విశాఖ ప్రొజెక్టుల పై ఆరా తీసున్నారని, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ సంస్థలు వారి వారి ప్రొజెక్టుల వివరాలను సత్వరమే అందిస్తే ముఖ్యమంత్రి గారితో చర్చిస్తామని అన్నారు. ఎన్.ఏ.డి ఫ్లై ఓవర్ పనులపై కూడా సమీక్షిస్తున్నారని, ఈ వంతెన త్వర పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. త్వరలో విశాఖ ప్రొజెక్టుల పై అందరి కన్సల్టెంట్ లతో సమావేశం ఏర్పాటు చేద్దామని అందుకు వివరాలన్నీ సిద్ధం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాధ్, సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, ఆర్కిటెక్ట్ శ్రీనివాస మూర్తి, ఇతర అధికారులు హాజరైనరు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ



